# నవతరం

తెలుగు దినపత్రిక

RNI NO. APTEL/2014/58326

సంపుటి : -13 సంచిక : 65 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి

26-12-2025 శుక్రవారం వెల : 1 /- పేజీలు : 4


## క్రిస్మస్ వేడుకల్లో ధర్మాన రామ్ మనోహర్ నాయుడు

- బాపిస్ట్ చర్చ్‌లో క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు
- వృద్ధులకు దుప్పట్ల పంపిణీ
- బలరాంపురం పంచాయతీలో మహిళల వినతి
- కక్ష సాధింపులపై స్పందించిన యువనేత



**నవతరం -శ్రీకాకుళం**

శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం గార పంచాయతీలోని బాపిస్ట్ చర్చ్‌లో బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువనేత శ్రీ ధర్మాన రామ్ మనోహర్ నాయుడు గారు హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మానవతా సేవలకు ప్రాధాన్యం ఇచ్చారు. క్రీస్తు బోధనలు ప్రేమ, సేవ, ఐక్యతకు ప్రతీకలని పేర్కొంటూ, అవే సమాజానికి మార్గదర్శకమని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణ, మాజీ ఎంపీపీ పుల్లటి నాగేశ్వరరావు, చింతల గడ్డియ్య, మార్పు దుర్గాప్రసాద్, పెదాలాపు శ్రీరాములు తదితర నాయకులతో పాటు యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం బలరాంపురం పంచాయతీలో తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో తమపై రాజకీయ కక్ష సాధింపులు జరుగుతున్నాయని పేర్కొంటూ, సిఎఫ్ వైఎస్సార్సీపీ సానుభూతిపరులైన మహిళలు యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు గారిని కలిసి మొరపెట్టుకున్నారు.



రాజకీయ భేదాల కారణంగా వివక్షకు గురవుతున్నామని, తక్షణమే న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై స్పందించిన ధర్మాన రామ్ మనోహర్ నాయుడు గారు, బాధితులకు అండగా నిలుస్తామని, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి వర్యులు



**నవతరం -శ్రీకాకుళం**

ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) స్థాపించి 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నూతనంగా ప్రవేశపెట్టిన 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ పథకాన్ని గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 900 రోజుల కాలపరిమితితో అమలు చేయనున్న ఈ పథకంలో సీనియర్ సిటిజన్లకు 9 శాతం, ఇతరులకు 8.5 శాతం వడ్డీ చెల్లించనున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీసీసీబీ 89 సంవత్సరాలుగా ఖాతాదారులకు విశ్వసనీయ సేవలు అందించడం అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. 89 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనుభవంతో డీసీసీబీ ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం' ద్వారా ప్రజలకు అధిక వడ్డీ రేటుతో మేలు చేస్తోందని. సీనియర్ సిటిజన్లకు 9 శాతం వడ్డీ అందించడం అభినందనీయమైన విషయమన్నారు ,రైతులు, ప్రజలు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకింగ్ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని. రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా బ్యాంకులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ఎస్, సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నారాయణ, వరప్రసాద్, జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి పై ప్రజాభిప్రాయ సేకరణ రద్దు

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**నవతరం -శ్రీకాకుళం**

నేడు (శుక్రవారం) జరప తలపెట్టిన రథసప్తమి పై ప్రజల అభిప్రాయ సలహాల స్వీకరణ కార్యక్రమము రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ తెలియజేశారు. శ్రీకాకుళంలో గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ అనివార్య కారణముల వలన ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు తెలియజేశారు.

## 22ఏ భూములపై ప్రత్యేక డ్రైవ్

- 26న 'మీ చేతికి.. మీ భూమి' కార్యక్రమం
- మంత్రి అచ్చెన్నాయుడు



**నవతరం -శ్రీకాకుళం**

అర్హత ఉన్నప్పటికీ గత పాలకుల తప్పిదాల వల్ల 22ఏ జాబితాలోకి వెళ్లిన భూముల విషయంలో బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ నెల 26న ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'మీ చేతికి.. మీ భూమి 22ఏ భూస్వేచ్ఛ' పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధిత భూముల అంశంపై రైతులు, భూ యజమానులు తమ విజ్ఞాపనలు సమర్పించుకోవచ్చని, రెవెన్యూ అధికారులు వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. జాబితాలోని నిషేధిత భూముల అంశాన్ని ఇప్పటికే క్యాబినెట్‌లో చర్చించామని, అందుకు అనుగుణంగానే ఈ భూస్వేచ్ఛ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వం భూముల రీ సర్వే పేరిట రికార్డులను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ఆ గందరగోళాన్ని సరిచేసి, ప్రజల అభ్యంతరాలు స్వీకరించి, భూ రికార్డుల్లో పారదర్శకత పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యమని వివరించారు.

అర్హత ఉండి గత పాలకుల తప్పిదాల కారణంగా 22ఏ, 22-1ఏ, 22-1బీ, 22-1సీ, 22-1డీ జాబితాల్లో చేరిపోయిన భూముల విషయాలను ఆ రోజు తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి -మిగతా 2లో

## వచ్చే నెల 11న ఏపీఎన్జీజీఓ జిల్లా కార్యవర్గ ఎన్నికలు

- ఎన్నికలకు సంబంధించి పూర్తి వివరాలతో నోటిఫికేషన్..ను..ఇష్యూ చేసిన
- ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ
- ఈ నెల 30న నామినేషన్ల స్వీకరణ..ఈనెల 31న నామినేషన్ల విత్ డ్రా
- ఇప్పటికే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా అన్ని తాలుకాల ఎన్నికలూ పూర్తి
- పూర్తి సుహృద్భావ వాతావరణంలోనే అన్ని తాలుకాల ఎన్నికలు..
- అదే స్ఫూర్తితో జిల్లా కార్యవర్గ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్న వైనం
- ఎన్నికలు నిర్వహించే కేంద్రం : ఏపీ ఎన్జీఓ హోం, శ్రీకాకుళం నగరం

**నవతరం -శ్రీకాకుళం**

ఏపీఎన్జీజీఓ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా కార్యవర్గానికి సంబంధించి వచ్చే నెల 11న ఎన్నికలు తరువాత వెంటవెంటనే విజేతల ప్రకటన ఉండనుంది.

మార్నింగ్ రాగా డిజిటల్ డైలీ, శ్రీకాకుళం నగరం : ఏపీ ఎన్జీజీఓల జిల్లా కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి ప్రణాళికను.,సంబంధిత వివరాలతో కూడిన నోటిఫికేషన్ ను ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీఎన్జీజీఓ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, కార్యదర్శి చల్లా శ్రీనివాస్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా అన్ని తాలుకాల ఎన్నికలూ పూర్తయిన నేపథ్యంలో జిల్లా కార్యవర్గానికి సంబంధించి ఈ నెల 11న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.

**ఇదీ ప్రణాళిక.. రా రండి ఎన్నికలకు..**

ముందుగా నిర్ణయించిన ప్రణాళికలో.. భాగంగా..ఈ నెల 30 న నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఈ నెల 31న నామినేషన్ల విత్ డ్రా ఉంటుంది. ఈ నెల 11న ఎన్నికలకు సంబంధించి ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ కార్యాచరణ ఉంటుంది. ఇవన్నీ ఏపీ ఎన్జీజీఓ హోం (శ్రీకాకుళం నగరం) కేంద్రంగానే సాగనున్నాయి. ఎన్నికల అధికారిగా ఆర్. రవి శంకర్ (జిల్లా కార్యదర్శి, ఏపీఎన్జీజీఓ అసోసియేషన్, విశాఖపట్నం జిల్లా శాఖ), సహాయ ఎన్నికల అధికారిగా -మిగతా 2లో

## యువత డ్రగ్స్‌కు బానిసైతే జీవితం నాశనం




- హరిపురంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ
- ఎస్సై కే కృష్ణ ప్రసాద్.

2లో

ఎడిటోరియల్

# ద్వేషోపన్యాసం

విద్వేషం ఎప్పుడూ రగులుతూనే ఉండాలి. విధ్వంసం ఎప్పుడూ జరుగుతూనే ఉండాలి. అలా జరగకపోతే వారి హృదయాలు శాంతించవు. ప్రజల్లో నిత్యం విధ్వంసం, విద్వేషాలను రగిలించడం ద్వారా ఓట్లు దండుకునే పన్నాగాలను అవపోసన పట్టిన వారు ఆ పనిలో అనుక్షణం నిమగమయ్యే ఉంటారు. అదే హిందూత్వవాదుల అజెండా. "ఎక్కడ ఎన్నికలు మొదలవుతాయో! ఎక్కడ అధికారం కోసం తమ బాహువులను చాస్తుందో! అక్కడ కచ్చితంగా మత విద్వేషం రగులుకుంటుంది. ఉన్మాదం తలలెత్తుతుంది." ఇది అక్షరాలా ఆచరిస్తూ ఉన్నది కాషాయ పరివారం.దానికి తాజా ఉదాహరణ ఆదివారం కోల్‌కతా వేదికగా ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు.

ఈ దేశానికి రెచ్చగొట్టే మాటలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తకాదు కానీ, వాటికి పాల్పడేవారికి రాజ్యమే అండగా నిలవడం, వెన్నుతట్టి ప్రోత్సహించడం ఇటీవల పరిపాటిగా మారింది. ఆరెస్సెస్ వందేండ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని కోల్‌కతాలో భారీసభలో ఆరెస్సెస్ చీఫ్ "సూర్యుడు తూర్పున ఉదయించడానికి రాజ్యాంగ ముద్ర అవసరం లేనట్లే.. హిందుస్థాన్ హిందూ దేశం అనడానికి కూడా ఎవరి ఆమోదమూ అక్కర్లేదు" అంటూ 'దేశ సాంస్కృతిక అస్తిత్వం'పై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కళ్లద్దాలతో ఆరెస్సెస్‌ను చూడొద్దని చెబుతూ ఆయన మాత్రం అదే ఆరెస్సెస్ కళ్లద్దాలతోనే దేశాన్ని చూస్తుండటంలో వింతేమిలేదు.

స్వాతంత్య్రోద్యమ లక్ష్యాలు, ప్రజల ఆకాంక్షలు, భిన్నత్వాన్ని ప్రతిబింబించే విధంగా భారత రాజ్యాంగ నిర్మాణం జరిగింది. దేశాన్ని భిన్న జాతుల సమ్మేళనం(యూనియన్ ఆఫ్ ఇండియా)గా రాజ్యాంగం పేర్కొంది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం రాజ్యాంగ మౌలిక లక్ష్యాలుగా ప్రకటించబడ్డాయి. పౌరుని ప్రాథమిక హక్కులను చట్టబద్ధం చేసింది. పౌరసత్వా నికి కులం, మతం, భాష, లింగంతో సంబంధంలేదని స్పష్టం చేసింది. ఆదివాసులు, వెనకబడిన ప్రాంతాల ప్రజల భూమికి రక్షణలు కల్పించింది. దళితులు, ఆదివాసీలకు విద్య, ఉద్యోగం, చట్టసభల్లో తగు ప్రాతినిధ్యాలకు రిజర్వేషన్లు కల్పించింది. అలాంటి రాజ్యాంగాన్ని చడీ చప్పుడూ లేకుండా ఇష్టానుసారం ఉల్లంఘించడం, ఎద్దేవా చేయడం సంఘ్ పరివార్ ఎప్పటి నుంచో చేస్తున్న పని. అసలు చాలాకాలంపాటు రాజ్యాంగాన్నే వారు అంగీకరించలేదు.

స్వాతంత్య్రం వచ్చిన దగ్గర నుంచి ఆరెస్సెస్ అవకాశం దొరికినప్పుడల్లా రాజ్యాంగాన్ని తూర్పార పడ్తూనే ఉంది. గోల్వార్కర్ దగ్గర నుంచి ప్రస్తుత మోహన్ భగవత్ వరకు నేతలందరూ రాజ్యాంగాన్ని కించ పరుస్తూనే వచ్చారు. ఇప్పుడూ అదే పనిలో ఉన్నారు.

ఆరెస్సెస్ ప్రార్థనలో ప్రజాస్వామ్య, సెక్యులర్ రాజ్యాంగం మీద విద్వేషం వెళ్లగక్కుతూనే ఉంటారు. స్వాతంత్య్రం రావడానికి ఒక్క రోజు ముందు విడుదలైన వారి అధికార పత్రిక "ఆర్గనైజర్"లో అసలు మన జాతి నిర్మాణాన్నే తూలనాడారు. హిందుస్థాన్ హిందువులది మాత్రమేనన్నది వారు ప్రగాఢంగా నమ్ముతుంది. దేశ నిర్మాణం ఆ పునాదిపైనే నిర్మించాలని సంఘ్ పరివార్ అభిలాష. హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, భావనలు, ఆకాంక్షలే వ్యక్తం కావాలన్నది దాని ఆలోచన. అందుకే మోహన్ భాగవత్ "భారతదేశం హిందూ దేశం కావడానికి పార్లమెంటు చట్టాలు చేయాల్సిన పని లేదంటూ రాజ్యాంగ పీఠికలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అభ్యంతరం లేదు" అని విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇది భిన్నత్వంలో ఏకత్వంలా కలిసుండే సమాజంపై 'మత' విషాన్ని చిమ్మడం కాదా.

మోహన్ భగవత్ చెప్పినట్టు లౌకిక భారతం కాస్త హిందూదేశం అయితే భవిష్యత్తులో అనేక తరాల వారు ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, న్యాయవ్యవస్థ స్వతంత్రత లాంటి మాటలను మరిచి పోవాల్సిందే. ఈ మౌలిక అంశాలను పరిరక్షించే బాధ్యత భారత పౌరులదే. ఆ తానులో నుంచే వచ్చిన మన ప్రధానమంత్రి కూడా భారత రాజ్యాంగాన్ని తూలనాడిన వారే. అతుకుల బొంతగా అభివర్ణించిన వారే. కాబట్టి జాతీయోద్యమ లక్ష్యాలకు, ప్రజల ఆకాంక్షలను, రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేస్తున్న ఇలాంటి వారిపై మరో స్వాతంత్య్ర పోరాటం చేయాల్సిందే. దేశ సంపదను కాపాడుకోవాలన్నా, దేశాభివృద్ధిని, ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలు రక్షించుకోవాలన్న ఉద్యమాలే మార్గం.

# సెయింట్ హోమ్ చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





(నవతరం శ్రీకాకుళం)

- 31వ డివిజన్‌లో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు
- ఫాదర్ డాక్టర్ గంజి ఆర్. ఎజ్రా దైవ సందేశం
- ముఖ్య అతిథిగా టీడీపీ ఇన్‌చార్జ్ సూరిబాబు

నగరంలోని స్థానిక 31వ డివిజన్‌లో ఉన్న సెయింట్ హోమ్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో దైవజనులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా చర్చ్ ఫాదర్ డాక్టర్ గంజి ఆర్. ఎజ్రా దైవ సందేశాన్ని అందిస్తూ, క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, త్యాగ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 31వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్, ఏపీ ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సూరిబాబు హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పంపిన కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యేసు ప్రభువు ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గంజి అనిరోజ్, ఆర్. ప్రసాదరావు, వై. అబ్రహాం, అన్నీ రోజ్, మజా రమణ, సకలబత్తుల శ్రీనివాస్, సీమ్మంట్ రమణ, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిసైతే జీవితం నాశనం

నవతరం -మందస

యువత డ్రగ్స్ కు బానిస అయితే జీవితం నాశనమై కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది అని మందస ఎస్సై కే కృష్ణప్రసాద్ అన్నారు.సమాజంలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో, గురువారం,హరిపురంలో డ్రగ్స్ బ్యాన్ తో విస్తృత ర్యాలీ నిర్వహించారు. ఝూన్కర్ స్టూడియో డాన్స్ అకాడమీ డాన్స్ డైరెక్టర్ రిషి సమల్ ఆధ్వర్యంలో చిన్నారి బాలబాలికలు "మత్తు పదార్థాలు వాడొద్దు.. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు" అనే నినాదాలతో ఈ ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై కె.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుండే డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఏపీ తెలుగు ఫిలిం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, మత్తుకు బానిస అయిన వ్యక్తి కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాడని, సమాజానికి కూడా ప్రమాదకరమని తెలిపారు. సినిమాల్లో పొగాకు, మద్యం, ఖైని, గంజాయి, ధూమపానం వంటి మత్తు పదార్థాల ప్రదర్శనను పూర్తిగా నిషేధించాలని ఫెడరేషన్ తరపున ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన.దుర్యోధన మాట్లాడుతూ, డ్రగ్స్‌ను నిషేధించాలని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అవగాహన కార్యక్రమాలు సమాజంలో తరచుగా జరగాలని ఆకాంక్షించారు. ఈ ర్యాలీలో ఏపీపీపీఎస్ అధ్యక్షులు లబ్బ.రుద్రయ్య, యూత్ అధ్యక్షులు నవీన్ యాదవ్, అసిస్టెంట్ డాన్స్ మాస్టర్ రంజిత్ కుమార్, సోషల్ వర్కర్ కొంచాడా జీవన్, భావన పద్మనాభం, పురుషోత్తం గొర్రెల హరీష్, ఏ ఈశ్వరరావు ,టి జోగారావు, ఏ దండాసి తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూములపై ప్రత్యేక డ్రైవ్

మొదటిపేజీ తరువాయి

పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్లకు చెందిన ఆర్డీఓలు, అన్ని స్థాయిల రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇప్పటికే వీరికి మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు.

# వచ్చే నెల 11న ఏపీఎన్జీజీఓ జిల్లా కార్యవర్గ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

శ్రీ వై.ఎన్. ప్రసాద్ (జాయింట్ సెక్రటరీ, ఏపీఎన్జీజీఓ అసోసియేషన్ అసోసియేషన్, విశాఖపట్నం జిల్లా శాఖ) వ్యవహరించనున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని తాలుకాలలో పూర్తి స్థాయిలో కార్యవర్గాల ఏర్పాటు ప్రక్రియ పూర్తైంది. శ్రీకాకుళం పట్టణ కార్యవర్గ ఎన్నికలు కూడా పూర్తి సుహృద్భావ వాతావరణంలో సాగాయి. పట్టణ కార్యవర్గానికి సారథిగా బొత్స శ్రీనివాసరావు, అలానే కార్యదర్శిగా బి.నవీన్ ఏకగ్రీవం అయ్యారు. వీరితో పాటే మిగిలిన కార్యవర్గం ఎన్నిక కూడా పూర్తైంది. మొత్తం పదహారు మందితో కూడిన పట్టణ కార్యవర్గం ఏర్పాటైంది. వీరంతా డిసెంబర్ 12న ప్రమాణ స్వీకారం చేసిన విషయం విధితమే.

## రాష్ట్ర కార్యవర్గం మార్గనిర్దేశం మేరకు ఎన్నికలు

అలానే జిల్లా కార్యవర్గంలో నలుగురు ఈసీలు, పట్టణ కార్యవర్గంలో 13 మంది ఈసీల నియామకం కూడా పూర్తైంది. ఇప్పుడు తాజాగా జరుగుతున్న ఎన్నికలలో ఒక అధ్యక్ష, ఒక సహాధ్యక్ష, 6 ఉపాధ్యక్ష స్థానాలతో పాటే ఒక కార్యదర్శి , ఒక కార్యనిర్వాహక కార్యదర్శి, 6 సంయుక్త కార్యదర్శి స్థానాలతో పాటూ, ఒక కోశాధికారికి సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 17 మందితో కూడిన కొత్త కార్యవర్గంతో ఏపీఎన్జీజీఓ జిల్లా కార్యవర్గం పనిచేయనుంది. కొత్త ఏర్పాటు కానున్న జిల్లా కార్యవర్గంలో..ఆరు గురు ఉపాధ్యక్షులలో ఒక మహిళకు, ఆరుగురు సంయుక్త కార్యదర్శులలో ఒక మహిళకు అవకాశం ఇస్తూ ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యా సాగర్ ప్రకటన జారీ చేశారు.

## సభ్యులందరికీ సమాన అవకాశాలు...

ఈసారి తాలుకాలకు సంబంధించిన కార్యవర్గాలలో యువతకూ, మహిళలకూ, అలానే సీనియర్లకూ సముచిత రీతిలో సమాన నిష్పత్తిలో అవకాశం కల్పించామని, ప్రతి కార్యవర్గంలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషను అమలు చేశామని ఏపీ ఎన్జీజీఓ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం స్పష్టం చేశారు. ఏపీ ఎన్జీజీఓ సంఘం బలోపేతంలో భాగంగా..అన్ని శాఖల ఉద్యోగులూ ఏకతాటిపై వచ్చి నూతన కార్యవర్గాలతో కలిసి పని చేయాలి విన్నవించారు. ఇప్పటిలానే అంతా సఖ్యతతో, నడిచి సంఘటిత శక్తిని చాటి, ఉద్యోగుల సమస్యలపై ఉద్యమించేందుకు రాష్ట్ర కార్యవర్గం సూచన మేరకు రూపొందించనున్న కార్యాచరణను అమలు చేద్దాం అని పిలుపు ఇచ్చారు. గతంలో మాదిరిగానే ఉద్యోగులంతా ఓ కుటుంబం అని భావిస్తూ, సంబంధిత సమస్య విషయమై ఎప్పటికప్పుడు చర్చిస్తూ..పాలక వర్గాలపై ఒత్తిడి తీసుకుని వచ్చైనా సరే ! డిమాండ్ల సాధనకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఇవాళ ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

## సంఘం బలోపేతానికి నిరంతరం కృషి

ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు, జేఏసీ ఛైర్మన్ హనుమంతు సాయిరాం తెలిపారు. జిల్లా కార్యవర్గానికి జరిగే ఎన్నికలలో అంతా పాల్గొనాలని, ఎప్పటిలానే పూర్తి క్రమశిక్షణతో వ్యవహరించి ఐక్యత చాటుదామని పిలుపు ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సమస్యల పరిష్కారం సంబంధిత కార్యాచరణ అన్నవి ముఖ్యమయిన అజెండాగా చేసుకుని ఏపీఎన్జీజీఓ అసోసియేషన్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కొన్ని విషయాలలో ఆర్థిక సమస్యల పరిష్కారంలో తాత్సారం వహిస్తోందని, ముఖ్యంగా జీతభత్యాల చెల్లింపులో ఒకటో తారీఖుకే జీతం అన్న నినాదం అమలు సాధ్యం కావడం లేదని ఆవేదన చెందారు. అలానే తమతో పాటూ పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగు ఉద్యోగుల సమస్యల సాధనకు కూడా తమ సంఘం ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. మానవతా దృక్పథంలో భాగంగా వారికి అండగా నిలిచి ఉద్యమ కార్యాచరణలో భాగం అవుతున్నామని తెలిపారు. ఉద్యోగ, కార్మిక వర్గాల సమన్వయంతో ఏపీఎన్జీజీఓ అసోసియేషన్ అతి పటిష్టమైన సంఘంగా ఆవిర్భవించడం, త్వరలోనే జిల్లా కార్యవర్గానికి ఎన్నికలు జరుగుతుండడం ఆనందంగా ఉందని అన్నారు.

# సనపల స్నేహాంజలి గిన్నిస్ వరల్డ్ రికార్డ్సులో స్థానం కోసం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రదర్శనకు ఎంపిక



నవతరం -పొందూరు


పొందూరు మండలం లచ్చయ్యపేటకు చెందిన కుమారి సనపల స్నేహాంజలి భారత్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ నిర్వహిస్తున్న కూచిపూడి కళావైభవం అనే కార్యక్రమం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్సులో స్థానం కోసం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రదర్శనకు ఎంపికయ్యారు.. తనకి ఈ అవకాశం కల్పించిన గురువు సౌమ్య మల్లికార్జున్ గారికి, వెన్నంటి నడిపిస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు సత్యకుమార్ - తేజస్వి దంపతులకు రుణపడి ఉంటానని తెలిపింది..

స్థానిక ప్రముఖ సేవా సంస్థ జేసిఐ ప్రస్తుత అధ్యక్షురాలు శ్రీమతి తమ్మినేని ఉషారాణి గారు మాట్లాడుతూ జూనియర్ జేసి సభ్యురాలిగా ఉన్న స్నేహాంజలి ఇలాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎన్నికైనందుకు చాలా గర్వంగా ఉందని తాను ఇదేవిధంగా భవిష్యత్ లో మంచి ప్రదర్శనలు ఇవ్వాలని దానికొరకు మా జేసిఐ సంస్థ ఎప్పటికీ ప్రోత్సాహాన్ని అందిస్తూ ఉంటుందని తెలిపారు..

ఈ కార్యక్రమంలో జేసిఐ సెక్రటరీ కృష్ణకాంత్, సభ్యులు పోషక్ కుమార్, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు..

# జుట్టు రాలడం, చుండ్రు, తలలో పేలు మూడింటికీ ఓ సింపుల్ చిట్కా

## కొబ్బరినూనెలో ఒక్క పదార్థం కలిపి రాస్తే చాలు సమస్యలన్నీ మాయం



అందం విషయంలో జుట్టు ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఏ సమస్యల్లేని పొడవాటి నల్లటి కురులు కోరుకుంటారు. అయితే, ప్రస్తుత జీవనశైలిలో చాలా మందికి అది సాధ్యం కావటం లేదు. జుట్టు రాలడం, చుండ్రు, తలలో పేలు వంటి సమస్యలతో సఫర్ అవుతున్నారు. మార్కెట్లో దొరికే రకరకాల ప్రొడక్ట్ వాడి జేబుల్ని గుల్ల చేసుకుంటున్నారు. అయినా ఫలితం లేక బాధపడుతున్నారు. అయితే, కొన్ని చిట్కాలు జుట్టు సమస్యలకు ప్రభావవంతంగా పనిచేస్తాయి. శీతాకాలం వచ్చిందంటే చాలు జుట్టు సమస్యలు ఎక్కువైపోతాయి. ముఖ్యంగా జుట్టు రాలడం, చుండ్రు సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఇక, ఈ రోజుల్లో తలలో పేలు సమస్య కూడా తీవ్రంగా మారుతోంది. ముఖ్యంగా చిన్న పిల్లలు తలలో పేలు సమస్యతో బాధపడుతున్నారు. పెద్దలు కూడా ఈ సమస్య బారిన పడుతున్నారు.

ఈ జుట్టు సమస్యల్ని వదిలించుకోవడానికి మార్కెట్లో దొరికే ఖరీదైన ప్రొడక్ట్స్, ఆయిల్స్ , షాంపూలు, కండీషనర్లు వాడుతున్నారు. అయితే, ఇవి వాడినా ఫలితం ఉండటం లేదు. అంతేకాకుండా ఇంకా ఎన్నో సమస్యలు వస్తున్నాయి. కొన్ని ఇంటి సహజ నివారణలు ఈ సమస్యల్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

అలాంటి ఓ సింపుల్ చిట్కాను ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ జావేద్ హబీబ్ షేర్ చేసుకున్నారు. ఈ చిట్కా పాటించడం చాలా సులభం. ఈ చిట్కాతో జుట్టు రాలడం, చుండ్రు, తలలో పేలు మూడు సమస్యలు పరిష్కారమవుతున్నారు. ఈ చిట్కా కోసం కేవలం రెండంటే రెండు పదార్థాలు చాలు. ఇంతకీ ఆ చిట్కా ఏంటి, దాన్ని ఎలా అప్లై చేయాలి, ప్రయోజనాలేంటో ఇప్పుడు చుద్దాం.

సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ జావేద్ హబీబ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈయన దేశవ్యాప్తంగా వేలాది హెయిర్ సెలూన్లను తెరిచారు. ఇవన్నీ జుట్టుకు సంబంధించి అద్భుతమైన సేవల్ని అందిస్తున్నాయి. ఇక, జావేద్ హబీబ్ స్వయంగా చర్మం, జుట్టుకు సంబంధించిన అనేక వీడియోల్ని పంచుకుంటారు.

తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని చిట్కాలను షేర్ చేస్తారు. ఇవి ఎంతో ప్రభావవంతంగా ఉంటాయి. లేటెస్ట్‌గా చుండ్రు, జుట్టు రాలడం, తలలో పేలు సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యల్ని తగ్గించడానికి ఏం చేయాలో కూడా వివరించారు. ఆ చిట్కా ఏంటో తెలుసా?

ఈ సింపుల్ చిట్కా కోసం మీకు రెండంటే రెండు పదార్థాలు చాలు. అవేంటో కాదు ఒకటి కొబ్బరి నూనె. మరొకటి కర్పూరం బిళ్లలు. చాలా ఇళ్లలో పూజ కోసం కర్పూరాన్ని ఉపయోగిస్తారు. కర్పూరం మంచి వాసన కలిగి ఉంటుంది. అంతేకాకుండా జుట్టుకు ఎంతో మేలు చేస్తుందని జావేద్ హబీబ్ అంటున్నారు. కర్పూరంలో టెర్పీన్, లినాలూల్, పినీన్, లిమోనీన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. కర్పూరం జుట్టుకు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది


# స్వరూప స్వభావాలు మార్చుకున్న ఉపాధి పథకం

నవతరం-శ్రీకాకుళం

గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం అవసరం లేని వ్యక్తులకు ఉపాధిని కల్పిస్తూ 2025లో యూపీఎ%-%1 ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాన్ని 20 ఏళ్ల తర్వాత సమూలంగా మార్పులు చేసి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (వీబీజీ రామ్ జీ)గా ఎన్‌డీఏ ప్రభుత్వం నామకరణం చేసింది. గ్రామీణ పరిస్థితులకు అనుగుణంగా లేదని, పేదరికం తగ్గడం, డిజిటల్ వినియోగం పెరగడం వంటి మార్పుల నేపథ్యంలో చట్టంలో కొన్ని మార్పులు చేసి అధునీ కరించి పేరు మార్చినట్టు కేంద్రం ప్రకటించింది. పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచ డం, కనీస వేతనం రోజుకు రూ.133 నుంచి రూ.240కి పెంచుతున్నట్టు పేర్కొంది. ప్రస్తుతం వేతనాల విష యంలో కొంత గందరగోళం ఉంది. వారాల తరబడి కూలీలకు వేతనాలు జమ కావడంలేదన్న విమ ర్శలున్నాయి. దీన్ని అధిగమించేందుకు నూతన చట్టంలో ప్రతి వారం వేతనాలు చెల్లించాలన్న నిబం ధన తీసుకువచ్చారు. కేంద్రం వాటాను 90 నుంచి 60కి తగ్గించడం వల్లనే పథకం అమలుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం వీబీ రాంజీ అమలులో తన బాధ్యత నుంచి తప్పుకొని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపిందని విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రం వాటాను 10 నుంచి 40కి పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2018లో ప్రారంభమైన ఇంటిం టికీ శుద్ధ జలాల పేరుతో కేంద్రం రూపొందించిన జల్‌జీవన్ మిషన్‌లో కేంద్రం వాటా 60, రాష్ట్రం 40 శాతంగా నిర్ణయించింది. ఎనిమిదేళ్లు పూర్త యినా ఇప్పటికీ ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం కూడా అమలు చేయలేక పోయింది. రాష్ట్ర వాటా కింద 40 శాతం నిధులు వెచ్చించడం ఆర్థిక భారం కావడం దీనికి కారణం. దీని మాదిరిగానే వీబీజీ రామ్‌జీ పథకం నీరుగారుతుందని చర్చ సాగుతుంది.

గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు నివారణకు ఉపాధి హమీ పథకం ఎంతో ఉపకరించిందన్న అభి ప్రాయం అందరిలోనూ ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, సహజ నీటి వనరులను అభివృద్ధి చేయడం, సామాజిక అడవు లను పెంచడం, పంట కాలువలు ఆధునీకరించ డం, గ్రామీణ రహదారులు మెరుగుపడడం, గ్రామా ల్లో ప్రభుత్వ భవనాలు, చెత్త సేకరణ కేంద్రాలు నిర్మాణం చేసి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పెంపొందిడం, చెక్ డ్యాంలు నిర్మాణం, పశు సంపద అభి వృద్ధి చేయడం, మత్స్యకార ప్రాంతాల్లో ఫిష్‌ల్యాండ్ సెం టర్లు నిర్మాణం తదితర అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవ కాశం గ్రామీణ ప్రాంతాల్లో కలిగింది. ఉపాధి హమీ చట్టాన్ని రాజకీయ కోణంలో చూడ కుండా గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధికి భరోసా కల్పించే పథకంగా చూడాలని మేధావులు అభిప్రా యం. వీరి అభిప్రాయాన్ని కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు. ఉపాది చట్టం పేరు మార్పుపై కాంగ్రెస్, మమ తాబెనర్జీ, వామపక్ష పార్టీలు మినహా మిగతా వారె వరూ ప్రశ్నించ లేదు. ఉపాది హమీ చట్టం అమ ల్లోకి రాకముందే రాష్ట్రంలో పనికి ఆహార పథకాన్ని అప్పటి టీడీపీ ప్రభుత్వం అమలు చేసేది. ప్రభు త్వం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చేసే అభివృద్ధి పనులకు కూలీ రూపంలో బియ్యంతోపాటు నగదు అందించేది. ఉపాది హమీ చట్టం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పని కావాలని కోరుకున్నవా రందరికీ కనీసం 100 రోజులు పని కల్పించాలి. ఆ గ్రామం పరిధిలోనే పనులు చేయడానికి వీలుగా గ్రామసభలు నిర్వహించి పనులు గుర్తించి మట్టి పనులు కూలీలకు కల్పించడం ప్రారంభమైంది. 2014 తర్వాత వ్యవసాయానికి అనుసం ధానం చేశారు.

మరికొన్ని మార్పులు చేసిన ఉపాధి పనులు అధారంగా 40 శాతం సిమెంట్ పనులు చేయడా నికి అవకాశం కల్పించారు.



# రాజాసాబ్ సెన్సార్ రిపోర్ట్

బాహుబలి 2 భాగాలు. కల్కి 2 భాగాలు. సలార్ 2 భాగాలు. ఈ మధ్య కాలంలో సీక్వెల్ లేకుండా ప్రభాస్ నుంచి వస్తున్న సినిమా రాజాసాబ్ మాత్రమే. మరి ఈ సినిమా ఎంత నిడివి ఉంటుంది.

రిలీజ్ కు దాదాపు 2 వారాల ముందే రాజాసాబ్ సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తయ్యాయి. ఈమధ్య పెద్ద సినిమాలన్నీ 3 గంటల రన్ టైమ్ తో రావడం కామన్ అయిపోయింది. రాజా సాబ్ కూడా అంతే. ప్రభాస్ హీరోగా నటించిన రాజాసాబ్ సినిమాకు 3 గంటల 6 నిమిషాల రన్ టైమ్ లాక్ చేశారు. క్రెడిట్స్, ఎండ్ టైటిల్స్ పోగా ఈ సినిమా 3 గంటలకు కాస్త తక్కువగా ఉంటుంది.

ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, ఈ సినిమా ఫస్టాఫ్ కంటే, రెండో భాగం ఎక్కువగా ఉంది. ఏకంగా గంటా 43 నిమిషాలు సెకండాఫ్ లో కూర్చోవాల్సి ఉంటుంది. కథ ఎక్కువగా ఉండడం, హీరో ఎలివేషన్స్ అన్నీ సెకండాఫ్ లోనే ఉండడంతో రన్ టైమ్ పెరిగింది.

పైగా ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ కూడా సెకెండాఫ్ లోనే ఉంది. సో.. రాజాసాబ్ కు సెకండాఫ్ చాలా కీలకం అనేది యూనిట్ మాట. సెకెండాఫ్ క్లిక్ అయితే సంక్రాంతి విన్నర్ రాజాసాబే అంటున్నారు.

అయితే ప్రచారం ప్లానింగ్ మాత్రం కాస్త అస్తవ్యస్తమైనట్టు తెలుస్తోంది. ఇంతకుముందు అనుకున్నట్టు రాజాసాబ్ ప్రమోషన్ నడిచేలా లేదు. దర్శకుడు మారుతి పూర్తిగా గ్రాఫిక్ వర్క్ ఫైనల్ చేసే పనిలో పడిపోయాడు.

అటు ప్రభాస్ ప్రచారానికి రాడు. నిర్మాత రిలీజ్ ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. ఇక మిగిలింది హీరోయిన్లు, తమన్ మాత్రమే. మరో 10 రోజుల్లో గ్రాండ్ గా ఓ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. రాజాసాబ్ కు సంబంధించి అదే అతిపెద్ద, చివరి ఈవెంట్ అవుతుందనేది టాక్.

# బాహుబలిని కొట్టి నిజంగా దురంధరుడు అవుతాడా

అమెరికాలో ఇప్పటివరకు బాహుబలి-2ను కొట్టే సినిమా రాలేదు. ఇన్నేళ్లయినా బాహుబలి-2 దరిదాపులకు మరో సినిమా వెళ్లలేకపోయింది. ఇన్నాళ్లకు ధురంధర్ కు ఆ సువర్ణావకాశం దక్కింది. మరి బాహుబలి-2ను ధురంధర్ క్రాస్ చేస్తుందా?

20 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లతో నంబర్-1 స్థానంలో కొనసాగుతోంది బాహుబలి-2. ధురంధర్ సినిమా ఈ వారంలో 15 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధిస్తుందనే అంచనా ఉంది. మరో 5 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధిస్తే, బాహుబలి-2ను ఇది బీట్ చేస్తుంది. నిజానికి 5 మిలియన్ డాలర్ల వసూళ్లంటే చాలా కష్టం. ఇప్పటికే సినిమా రిలీజై చాలా రోజులైంది. కాకపోతే ఇది క్రిస్మస్ సీజన్. దీన్ని అడ్వాంటేజ్ గా మలుచుకుంటే బాహుబలి-2ను క్రాస్ చేయడం ధురంధర్ కు పెద్ద కష్టం కాదు. ఇప్పటివరకు ఏ సినిమాకు దక్కని అడ్వాంటేజ్ ఇది. ప్రభాస్ నటించిన కల్కి సినిమాకు ఇలాంటి అడ్వాంటేజ్ లేకపోవడం వల్లనే బాహుబలి-2ను క్రాస్ చేయలేకపోయింది. ఈ క్రిస్మస్, ధురంధర్ కు కలిసొస్తే, నార్త్ అమెరికాలో నంబర్-1 ఇండియన్ మూవీగా ఇది అవతరిస్తుంది. బాలీవుడ్ విషయానికొస్తే, ప్రస్తుతం అమెరికాలో నంబర్-1 బాలీవుడ్ సినిమాగా పఠాన్ కొనసాగుతోంది. 17.5 మిలియన్ డాలర్ల వసూళ్లతో కొనసాగుతున్న పఠాన్ ను, ధురంధర్ అధిగమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.





## క్రీస్తు ప్రేమను కలిగి ఉండటమే

# నిజమైన క్రిస్మస్...

### రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రవక్త సంఘం డైరెక్టర్ ఎంఎం మార్క్...



**నవతరం-శ్రీకాకుళం**

ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని, ఆ ప్రేమను ప్రతి ఒక్కరికి పరిచయం చేయటానికే యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని ఎం ఎం మార్కు గారు అన్నారు. వజ్రపూకొత్తూరు మండలం నువ్వులరేవులో రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రవక్త సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలకు ముందు అనేకమంది ప్రజలకు వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఎం ఎం మార్క్ గారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన కరుణ, త్యాగం, ప్రేమ, క్షమాగుణం వంటి విలువైన మాటలు భక్తులకు తెలియజేశారు. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన క్రీస్తు జీవితం ప్రతి ఒక్కరిలో సేవా భావం, శాంతి కలిగి ఉండాలని హితవు పలికారు.

క్రిస్మస్ పండుగ ప్రపంచానికే గొప్ప శాంతి, సమాధానం తీసుకువచ్చిందని అన్నారు. క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి ఆ దేవుని ఆశీర్వాదాలు పొందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బి. కృపానందం, ఇస్సాక్, యోసేపు, డేవిడ్, జేమ్స్, ప్రేమకుమార్, దినేష్, జాకోబు పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

## పలాస జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ

# 'దువ్వాడ' మాస్ ప్రచారం



ఇందిరా చౌక్ వద్ద అనూహ్య స్పందన

**నవతరం-పలాస**

ఎన్నో దశాబ్దాలుగా ఉద్దానం ప్రాంత ప్రజలు చిరకాల వాంఛ పలాసను జిల్లా కేంద్రంగా చేయాలన్న నినాదంతో ప్రముఖ సామాజిక వేత్త, న్యాయవాది దువ్వాడ శ్రీధర్ ( బాబా) నేతృత్వంలో గురువారం పలాస లోని ఇందిరా చౌక్ వద్ద మాస్ క్యాంపెయిన్ నిర్వహించారు. జన సాంద్రత ఎక్కువగా కలిగిన ఇందిరా చౌక్ వద్ద పలువురు వ్యాపారులు, వివిధ కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు, మధ్యతరగతి ప్రజానీకాన్ని ఉద్దేశించి ' పలాసను జిల్లా కేంద్రంగా ఎందుకు ప్రకటించాలో వివరిస్తూ దువ్వాడ శ్రీధర్ ప్రసంగించారు. ఉద్దాన ప్రాంతం ప్రధాన కూడలి గా ఉన్న పలాసను జిల్లా కేంద్రం చేయడానికి అన్ని విధాల మౌలిక రంగ సౌకర్యాలు ఉన్నాయని, రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, జాతీయ ప్రధాన రహదారి, పలాస కు సమీపంలో మూలపేట ఓడరేవు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కిడ్నీ రీసెర్చ్ కేంద్రం, మున్సిపాలిటీ, వందలాది జీడి పరిశ్రమలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా కలిగి ఉన్న పలాస కు తక్షణం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి దువ్వాడ శ్రీధర్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పారిశ్రామికంగా చిన్న తరహా పరిశ్రమల నుంచి ఎక్కువ ఆదాయం కలిగిన పలాస ప్రాంతానికి జనాభా దామాషా పద్ధతిలో తగిన ప్రాధాన్యత దక్కకపోవడం వల్ల, నిధులు ఇతర ప్రాంతాలకు తరలించడమే గాక, ఉద్దానం ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యానికి ముందు పొరుగు రాష్ట్రమైన ఒడిస్సా పాలకుల చే కొంతకాలం పరిపాలించబడిందని, తర్వాత ఆంధ్ర రాష్ట్రం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పాలకులు పరిపాలించిన గాని ఉద్దానం ప్రాంతం మాత్రం వలసల అడ్డాగానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక జిల్లాలు పునర్విభజన చేసినప్పుడు ఎంతో వెనకబడిన ఉద్దానం ప్రాంతాన్ని ఎందుకు జిల్లా గా పాలకులు ప్రకటించ లేదో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వంశధార,నాగావళి నదులు ప్రవహిస్తున్నప్పటికీ, ఇంకా పలాస ప్రాంతానికి వంశధార నదీ జలాలు అందకపోవడం వల్ల ఈ ప్రాంత రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలివేయడంతో, వీరిపై ఆధారపడ్డ వ్యవసాయ కూలీలతో పాటు ఇతర అసంఘటిత కార్మికులు కూడా ప్రత్యామ్నాయం లేక ఉపాధి కోల్పోయి ఇతర రంగాలకు వలసలు పోవడం పరిపాటయిందన్నారు. విద్య, ఉపాధి, వైద్య, ఆరోగ్య, ఆర్థిక, త్రాగు, సాగునీరు వంటి రంగాలలో పాటు సామాజికంగా ఈ ప్రాంత ప్రజలు చాలా నష్టపోతున్నారని ఆయన వివరించారు. అందువల్లనే ఇక్కడ వామపక్ష తీవ్రవాదం, గిరిజన రైతాంగ పోరాటం , ఆల్ ఇండియా కిసాన్ మహాసభలు వంటి అనేక ఉద్యమాలు ఉద్దానం ప్రాంతంలోనే కొనసాగిన చరిత్ర పాలకులు గుర్తించాలన్నారు. ఈ సమస్యకు పరిష్కారం పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించడమే ప్రధాన ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు. పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేదాకా ఈ ఉద్యమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని దువ్వాడ శ్రీధర్ ( బాబా) హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలాస జిల్లా సాధన కమిటీ సభ్యులుజినగ రామ్ నరేష్ యాదవ్, కూన హేమాచలం, దువ్వాడ నవీన్ చౌదరి, తలాసు ప్రదీప్, బాలయ్య, కళ్యాణం శంకర్ , గొర్ల రామారావు, సిందిరి మురళి, పెంట రమేష్, షావుకారి రవిచంద్ర, గేదెల పురుషోత్తం, కుత్తుం వినోద్, పైల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాం పట్టణంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**నవతరం-రాజాం**

రాజాం యువ రచయితల వేదిక ఆధ్వర్యంలో రాజాం పట్టణం చీపురుపల్లి దరిలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మాస్ట్రో డా.గజల్ శ్రీనివాస్ గారు స్థాపించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరు జిల్లా అమరావతిలో జరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ తెలుగు మహాసభలకు ఆత్మీయ ఆహ్వానం రాజాం యువ రచయితల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వ సాహితీ కళా వేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు డా.పెద్దింటి ముకుందరావు మాట్లాడుతూ తెలుగు భాష భవిష్యత్తు కోసం, తెలుగు భాష పరిరక్షణ కోసం గజల్ శ్రీనివాస్ గారి పిలుపు మేరకు ప్రతి తెలుగువాడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాజాం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ .కొత్త సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ భాష బ్రతుకాలి అంటే మన పిల్లలు, యువత భాషపై మక్కువ పెంచాలి అన్నారు, జాతీయ యువజన అవార్డు గ్రహీత, రెడ్ క్రాస్ లో సుదీర్ఘ కాలం నుంచి సేవలందిస్తున్న ,శ్రీ. పెంకి చైతన్యకుమార్, సీనియర్ పాత్రికేయులు, వెలుగు పత్రిక సంపాదకులు గౌరవనీయులు శ్రీ. మరిశర్ల గంగారావు మాట్లాడుతూ 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని తెలుగుకు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ప్రముఖ కళాకారులు, ఉపాధ్యాయులు శ్రీ.కరణం శంకర్రావు మాట్లాడుతూ వెయ్యేళ్ల చరిత్ర కలిగిన భాష మన తెలుగు అని, భాష పరిరక్షణ మన ధ్యేయం అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగు భాషాభిమాని చీమకుర్తి ప్రసాదు, మానవతా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ కోట తిరుపతిరావు , సంస్కృతాంధ్ర అధ్యాపకులు శ్రీ.వి. సుబ్బారావు, ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీ. రెడ్డి కాశి నాయుడు గారు, ఉపాధ్యాయులు సాహితీవేత్త ప్రవాహి శ్రీ. బొంతు సూర్యనారాయణ కరపత్రం ఆవిష్కరణ చేసి విజయవంతం చేశారు.

## మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా

# ఐక్య పోరాటాలు అవసరం





**నవతరం-శ్రీకాకుళం**

ఈ రోజు శ్రీకాకుళం లోని అంబేద్కర్ విజ్ఞాన మందిరం లో ఉదయం 10 గంటల నుంచి దళిత, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ -25 మనుస్మృతి దహనం సందర్భంగా కె. ధర్మారావు, డి. గణేష్ అధ్యక్ష వర్గం అధ్యక్షత న "సనాతన సంస్కృతి -ప్రజాస్వామ్యం "అనే అంశం పై "సదస్సు జరిగింది. ఈ సదస్సు లో ముఖ్య వక్త గా విశాఖ సీనియర్ న్యాయవాది జహా ఆరా మాట్లాడుతూ," దళిత, ఆదివాసీ, ముస్లిం మైనారిటీల వ్యతిరేక పాలకుల వ్యవస్థలో మనం బతుకుతున్నాం.మను సంస్కృతి రాజ్యమేలుతున్న పాలనలో ప్రస్తుతం మనం ఉన్నాం. మనువు ఒక వ్యక్తి కాదు, అది ఒక సైదాంతిక భావజాలం, . అది ఒక మతానికి చెందింది కాదు. దీనికి వర్ణ వ్యవస్థ మూలము. భారతదేశంలో ఉన్నత కులాల చేతిలో పాలన ఋగ్వేద కాలము నుంచి జరుగుతుందని, చరిత్రను మతకోణంలో చూడడం సరికాదని, 800 సంవత్సరాలు ముస్లిం పాలనలోనూ, 200 సంవత్సరాల బ్రిటిష్ వలసవాద పాలనలోనూ హిందూమతం ప్రమాదంలో పడలేదని, ఏ రాజు పాలనలో కూడా అగ్రకులాలే అధికారంలో ఉన్నారని, అగ్రకులాలు పాలనా భాష మీద ఆధారపడి విద్య, పాలన కొనసాగిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో మైనారిటీ కులాలు, మతాలు, పీడిత ప్రజల హక్కులు పరిరక్షించబడతాయని రూజ్ వెల్ట్ అన్నారు. దీనిని ఆధారంగా చేసుకొని అంబేద్కర్ రాజ్యాంగ రచనలో వారి హక్కులను పొందుపరిచారని చెప్పారు. సామాజిక న్యాయం ప్రజలకు జరగకపోతే రాజకీయ న్యాయం,అధికారం రాదని అంబేద్కర్ గారు పేర్కొన్నారు. కావున దళిత, మైనారిటీ, పీడిత ప్రజలు మనువాదానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడు మాత్రమే వారికి న్యాయం జరుగుతుందని, వ్యవస్థ ప్రజాస్వామ్యంగా నడుస్తుందని చెప్పారు. ఈ సదస్సులో మిస్క కృష్ణయ్య, సన్నసెట్టి రాజశేఖర్, పేడాడ కృష్ణారావు, గొంటి గిరిధర్, కల్లేపల్లి రామ్ గోపాల్, బోనెల రమేష్,పి.మోహన్ మొదలగు దళిత,ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బి అప్పారావు, బీవీ రమణ నేతల అప్పారావు, దమయంతి, చిన్నికృష్ణ, యడ్ల జానకిరావు, గరికివాడు, బెలమర ప్రభాకర్, రాయి సూర్యనారాయణ, కుర్మారావు, శ్రీనివాస్, యడ్ల గోపి, రాజేశ్వరి, గోవింద్, తేజ, కళావతమ్మ, బడే కామరాజు, అనంతరావు, గణపతి, రాముడు, మహేంద్ర, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ ప్యాలెస్‌కి మాల్దీవుల తరహా కొత్త హంగులు



విశాఖ సాగర తీరం వద్ద ఉన్న రుషికొండ ప్యాలెస్ ప్రస్తుతం ఉన్న షేప్ ని మారిస్తేనే తప్ప వినియోగంలోకి తేవడం కష్టం అని మంత్రివర్గ ఉప సంఘం అభిప్రాయపడుతోంది ఎందుకంటే ప్రస్తుతం నిర్మాణం జరిగిన దానిని పూర్తిగా హొటల్స్ వంటి వాటికి లీజుకు ఇవ్వడం కుదరదు అని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హొటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని మంత్రులు పయ్యావుల కేశవ్ కందుల దుర్గేష్ తెలిపారు. అదనంగా మరిన్ని నిర్మాణాలు చేపడతామని అలా అయితేనే లీజుకు తీసుకుంటామని ప్రతిపాదనలు వస్తున్నాయని చెబుతున్నారు.

ఇక ఈ భవనాలను ఎంతకాలం ఉంచుకున్నా ప్రభుత్వానికి అదనపు భారంగానే ఉంటుందని అందుకే ఏదో ఒకటి చేసి లీజుకు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చామని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే కనుక హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇవ్వాలని నిర్ణయించామని అంటున్నారు. దాని కోసం ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు వారు చెబుతున్నారు.

అయితే సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం రుషికొండపై ఉన్న తొమ్మిది ఎకరాలకు గానూ ఏడు ఎకరాలలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఉందని వారు గుర్తు చేస్తున్నారు. అందువల్ల కేవలం మిగిలిన రెండు ఎకరాలు ఎలా వినియోగించాలన్న అంశంపై సుదీర్ఘంగా మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో చర్చించామని చెప్పారు. వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు చెప్పుకొచ్చారు. బీచ్ ఫ్రంట్ వినియోగంలో ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు పుదుచ్చేరి తరహా విధానాలను రుషికొండ ప్యాలెస్ విషయంలో పాటిస్తే బాగుంటుందని కూటమి ప్రభుత్వం ఆలోచనగా ఉందని అంటున్నారు.

ఇక రుషికొండ ప్యాలెస్ లోని ఒక భాగాన్ని హొటళ్ళ కోసం లీజుకి ఇస్తారు. అలాగే చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఇతర అవసరాల కోసం ఉంచేలా నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. రుషికొండ మీద మొత్తంగా తొమ్మిది ఎకరాలు ఉందని ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందని మంత్రి పయ్యావుల చెప్పారు.

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**